# బీఆర్ఎస్ ప్రభుత్వానిదే బాధ్యత

- **డిజైన్, నిర్మాణ లోపం వల్లనే సైడ్‌వాల్ కూలింది**
- **సుంకిశాల ఘటనపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**
- **శాఖ తనది కానందున అవగాహన లేదని వ్యాఖ్య**



నల్లగొండ ప్రతినిధి, ఆగస్టు 9 (నమస్తే తెలంగాణ): సుంకిశాలలో జరిగిన ఘటనకు గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే బాధ్యత అని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. డిజైన్ లోపమో లేక నిర్మాణ లోపం వల్లనో సైడ్‌వాల్ కూలిపోయిందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలోనే డిజైన్‌ను ఫైనలైజ్ చేసి కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించారని, రిటైనింగ్ వాల్ నిర్మాణం కూడా అప్పుడే జరిగిందని అందువల్ల ఆ ఘటనకు గత ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అని పేర్కొన్నారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, పురపాలక మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి సుంకిశాల పర్యటనకు వచ్చిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అనంతరం మీడియాతో మాట్లాడారు. గడిచిన తొమ్మిది నెలల్లో సుంకిశాల పనులపై రాష్ట్ర ప్రభుత్వం సమీక్ష చేసిందనే తాను భావిస్తున్నానని చెప్పారు. తాను పురపాలక శాఖ మంత్రిని కానందున ఈ పథకంపై అవగాహన లేదని స్పష్టంచేశారు. అంతకు ముందు మీడియాతో మాట్లాడిన ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్, ఇంజినీర్లు, ఇతర అధికారులు ప్రాజెక్టు మంచి ఉద్దేశంతో చేపట్టారని స్పష్టం చేశారు. 'ఆల్మట్టి, జూరాల గేట్లు ఎత్తారు, వరద వస్తుందని తెలుసు, అయినా టన్నెల్ ఎందుకు తెరిచారు అని మంత్రి తుమ్మల ప్రశ్నించగా.. తాము గేట్లు మూసే ఉంచామని, అన్ని జాగ్రత్తలు తీసుకున్నా వరద తీవ్రతకు గేట్లు కొట్టుకుపోయాయని ఇంజినీర్లు చెప్పారు.

**ఈ సందర్భంగా మీడియా ప్రశ్నలకు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పందించారు.**

**మీడియా: ఈ ఘటనను గోప్యంగా ఉంచారన్న ఆరోపణలకు ఏమంటారు?**

ఉత్తమ్: గోప్యంగా ఉంచారని అనుకోను. ఇంజినీర్ల లెవల్‌లో వాళ్లు డీల్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఆరో తేదీనో తర్వాతనో వచ్చాక ఇది ప్రభుత్వం దృష్టికి వచ్చింది. వెంటనే చర్యలు తీసుకున్నం. రిటైనింగ్ వాల్ పడిపోవడంపై ఏజెన్సీ వాళ్లు పునఃనిర్మాణం చేస్తామని చెప్పారు.

**మీడియా: తొందరగా పనులు చేయాలని మీరు అధికారుల మీద ఒత్తిడి తేవడం వల్లనే ఇలా జరిగిందన్న ఆరోపణలున్నాయి.?**

ఉత్తమ్: ఇవన్నీ లేనిపోని మాటలు. ఎవ్వరూ ఎవ్వరి మీద ఒత్తిడి తేలేదు. నార్మల్ కోర్స్‌లోనే పనులు జరుగుతున్నాయి.

**మీడియా: జరిగిన ఘటనపై విచారణ జరుగుతుందా?**

ఉత్తమ్: తప్పనిసరిగా విచారణ జరుగుతుంది. వాటర్ వర్క్స్ వాళ్ల లెవల్‌లో ఎంక్వైరీ చేస్తున్నారు. సీఎంతో చర్చించి ప్రభుత్వం తరపున కూడా ఒక ఉన్నత స్థాయి కమిటీ వేసి ఎంక్వైరీ చేస్తం.

**మీడియా : కాంట్రాక్టు సంస్థది తప్పని తేలితే బ్లాక్‌లిస్టులో పెడతారా?**

ఉత్తమ్: విచారణ రిపోర్టు ఆధారంగా ప్రభుత్వం ఆలోచిస్తది. ఎంక్వైరీ కానివ్వండి... అయ్యాక మాట్లాడుతాం.

**మీడియా : గత ప్రభుత్వ వైఫల్యం అని భట్టి విక్రమార్క ఇప్పుడు మీరు అంటున్నారు? జలమండలి వివరణలో ఏజెన్సీ సంస్థ అంచనాలో లోపమని తెలిపింది? ఇందులో ఏది కరెక్టు అని భావిస్తున్నారు?**

ఉత్తమ్ : గత ప్రభుత్వంలో చేసిన ఏజెన్సీనే ఇది. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం వాళ్లు చేసిన డిజైన్ లోపమో... లేదా నిర్మాణంలో లోపమో వల్లనో ఈ ఘటన జరిగింది. వాళ్ల(బీఆర్ఎస్)కు ఇంకొకర్ని విమర్శించే అర్హత లేదు. డిజైన్, కాంట్రాక్ట్, నిర్మాణం అంతా వాళ్ల టైంలోనే జరిగింది. కాబట్టి ఏది జరిగినా వాళ్లే బాధ్యత వహించాలి.

**మీడియా: మీ ప్రభుత్వం వచ్చాక ఈ 9 నెలల్లో ఎప్పుడైనా సుంకిశాలపై సమీక్ష చేశారా?**

ఉత్తమ్ : సుంకిశాల ప్రాజెక్టుపై ప్రభుత్వం సమీక్ష చేసి ఉంటుందనే అనుకుంటున్నా. నేను ఇరిగేషన్ మంత్రిని. నాకు దీనిపై అవగాహన లేదు.

ఈ పర్యటనలో రాష్ట్ర జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి, ఏజెన్సీ డైరెక్టర్ సుదర్శన్, సుంకిశాల ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్, ప్రాజెక్టు సీజీఎం కిరణ్‌కుమార్, జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్, ప్రాజెక్టు ఇంజినీర్లు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రాజెక్టు ఉంతో ఉపయోగకరం: డైరెక్టర్

ఈ ప్రాజెక్టు ఎంతో ఉపయోకరమైనదని ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్ చెప్పారు. వరుసగా నాలుగేండ్లు కరువొచ్చినా హైదరాబాద్‌కు ఇబ్బంది లేకుండా నీళ్లు అందించవచ్చని అన్నారు. 'ప్రస్తుతం ఉన్న స్కీమ్(పుట్టంగండి)తో సాగర్‌లో ఎండీడీఎల్ లెవల్‌లో ఎమర్జెన్సీ పంపింగ్ చేసేవాళ్లం. ఇలాంటి సమస్య రాకుండా ఈ పథకాన్ని 1994లో అప్పటి ప్రభుత్వం మంజూరు చేసింది. దీని నిర్మాణం సంక్లిష్టంగా క్రిటికల్ స్రక్చర్‌తో ఉండటం వల్ల సాగునీటిని తాగునీటిగా ఇప్పటివరకు వాడుకుంటూ వస్తున్నం. కానీ తాగునీటికే ప్రత్యేక వ్యవస్థ ఉండాలన్న ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం సుంకిశాల ప్రాజెక్టును 2022లో ప్రారంభించింది. దీని పనులు కొనసాగుతున్నాయి. ఈ ప్రాజెక్టు కేవలం తాగునీటి కోసమే ప్రత్యేకం. తీవ్ర వేసవిలోనూ ఎమర్జెన్సీ పంపింగ్‌తో పనిలేకుండా డెడ్ స్టోరేజీ నుంచి కూడా నీళ్లు తీసుకోవచ్చు. నాలుగేండ్లు కరువు వచ్చినా ఇబ్బంది ఉండదు. సాగర్‌లో 450 ఫీట్ల వరకు డ్రా చేసుకోవచ్చు. ప్రస్తుతం 510 అడుగుల వరకే డ్రా చేయడానికి వీలు ఉంది' అని సుదర్శన్ వివరించారు.

# పర్యవేక్షణ లోపమే కారణమా?

**సుంకిశాలపై నిపుణుల అభిప్రాయం**

హైదరాబాద్ సిటీబ్యూరో, ఆగస్టు 9 (నమస్తే తెలంగాణ): సుంకిశాల ప్రాజెక్టులో నిర్మాణ పనులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ లేకపోవడం వల్లనే రిటైనింగ్‌వాల్ కూలినట్టు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. జలమండలి చేపట్టే ప్రతి ప్రాజెక్టుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగించుకుంటుంది. గతంలో శివారు మున్సిపాలిటీలలో హడ్కో రుణంతో చేపట్టిన రూ.1200 కోట్ల తాగునీరు, మురుగు నీటి పారుదల ప్రాజెక్టు పనులు, మురుగునీటి శుద్ధి పనులపై క్షేత్రస్థాయి అధికారులపై ఆధారపడలేదు. పనులు జరుగుతున్న ప్రతి సైట్లలో సీసీ కెమెరాలను బిగించి ఖైరతాబాద్ ప్రధాన కార్యాలయంలోని సెంట్రల్ సర్వర్‌కు అనుసంధానం చేశారు. రోజూ ప్రాజెక్టు డైరెక్టర్, ఎండీలు తమ చాంబర్‌లో ఏర్పాటు చేసిన బిగ్ స్క్రీన్ ద్వారా పనులను పర్యవేక్షించారు. తద్వారా పనుల నాణ్యతతోపాటు సంబంధిత ఎజెన్సీ లోపాలను పసిగట్టడం మందలించడం, చర్యలు తీసుకోవడం లాంటి వాటితో ప్రాజెక్టులను పూర్తి చేశారు. సుంకిశాల ప్రాజెక్టు పనుల్లో మాత్రం అధికారులు ఇవేవీ చర్యలు తీసుకోలేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# పెట్టుబడులు బోగస్

- **సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన అట్టర్‌ఫ్లాప్**
- **రుణమాఫీ కాలయాపన కోసమే అమెరికా టూర్**
- **కుటుంబసభ్యులతోనే పెట్టుబడులు పెట్టించారు**
- **ఎన్ఆర్ఐ డాక్టర్ ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి**



హైదరాబాద్, ఆగస్టు 9 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన అట్టర్‌ఫ్లాప్ అయిందని, పెట్టుబడులు అన్నీ బోగస్‌గా మారాయని ఎన్ఆర్ఐ డాక్టర్ ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ అమెరికా పర్యటనలో పాల్గొన్న వారిలో 90% మంది సీమాంధ్రులే ఉన్నారని, తెలంగాణకు స్థానం కల్పించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. హైదరాబాద్‌లోని రియల్‌ఎస్టేట్ దొంగలు మాత్రమే వచ్చారని పేర్కొన్నారు. సీఎం తన కుంటుంబసభ్యులతో కంపెనీలు పెట్టించి, రూ.1,000 కోట్లు, రూ.2,000 కోట్ల పెట్టుబడులు పెడితే లాభం ఏమిటని ప్రశ్నించారు. అమెరికాలో ఉన్న స్నేహితులు, ఎన్నికల్లో సహాయం చేసినవారిని కలుసుకోవడానికి వచ్చారని మండిపడ్డారు. మంత్రి దుద్దిళ ఔన్నత్యం ఉన్న నాయకుడని, ఆయన ఇలాంటి సమావేశాలకు రాకూడదని హితవుపలికారు. రైతు రుణమాఫీపై కాలయాపనకే అమెరికా పర్యటన తలపెట్టారని విమర్శించారు. పంచాయతీ ఎన్నికల పేరు చెప్పి రుణమాఫీని వాయిదా వేస్తారని చెప్పారు. తెలంగాణకు కేసీఆర్ శ్రీరామరక్ష అని పేర్కొన్నారు.

# 'స్వచ్ఛ్'ను సమర్థించేదెలా?

- **ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ పెద్దల మల్లగుల్లాలు**
- **పెట్టుబడి ఎవరు పెడితే తప్పేంటని ఎదురుదాడి**

హైదరాబాద్, ఆగస్టు 9 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వంలో, కాంగ్రెస్ పార్టీలో 'స్వచ్ఛ్ బయో' ప్రకంపనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ వ్యవహారాన్ని ఎలా సమర్థించుకోవాలో తెలియక నేతలు మల్లగుల్లాలు పడుతున్నారు. మొదట కంపెనీ పేరును సగం మాత్రమే బయటికి చెప్పి కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నించినా.. క్రమంగా ఎంవోయూ కుదుర్చుకున్నది 'స్వచ్ఛ్ బయోగ్రీన్'తోనే అని పరోక్షంగా తేల్చి చెప్పారు. కేవలం 15 రోజుల కిందట ప్రారంభమైన కంపెనీతో ఎలా ఒప్పందం చేసుకున్నారన్న ప్రశ్నలను ఎలా ఎదుర్కోవాలో తెలియక వింత వాదనకు దిగుతున్నారు. సీఎం సోదరుడి కంపెనీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంటే తప్పేముందని ఒకరు ప్రశ్నించగా..'పెట్టుబడులు ఎవరు పెడితే తప్పేముంది? అంటూ మరొకరు సందేహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ నేతలు బట్టకాల్చి మీదేస్తున్నారని ఓ మంత్రి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పెట్టుబడులు ఎవరు పెట్టారనేది ముఖ్యం కాదని.. ఆ సంస్థ పరపతి ఏమిటనేది ముఖ్యమని నెటిజన్లు ఎత్తిచూపుతున్నారు.

### పెట్టుబడుల కోసమే సీఎం పర్యటన: మంత్రి కొండా సురేఖ

పెట్టుబడులు రావాలి.. రాష్ట్రం బాగుపడాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన సాగుతున్నదని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

### తెలంగాణను దోచుకుంటలేరు కదా: సంపత్‌కుమార్

సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు జగదీశ్వర్‌రెడ్డికి స్వచ్ఛ్ బయో కంపెనీ ఉన్నదని, వాళ్లే వచ్చి తెలంగాణలో పెట్టుబడులు పెడతామని చెప్పారని ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ చెప్పారు. వాళ్లు పెట్టుబడులు పెడతామన్నారే తప్ప తెలంగాణ ఆస్తిని దోచుకుంటామని అనలేదని వ్యాఖ్యానించారు.

### ఎవరు పెడితే ఏంది?: చామల

రాష్ట్రంలో పెట్టుబడులు ఎవరు పెడితే ఏమిటి? అని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. తనకు లండన్‌లోనో, ఆస్ట్రేలియాలోనో ఉన్న దగ్గరి దోస్తులు వ్యాపారం చేయడానికి తెలంగాణకు వస్తే తప్పా అని అడిగారు. వారిని తాను తీసుకొస్తే తప్పా అని అన్నారు.


## NCL INDUSTRIES LTD

NCL GROUP
AN ISO 9001 : 2015 COMPANY

7th Floor, NCL Pearl, Near Rail Nilayam, SD Road, Secunderabad - 500026
CIN: L33130TG1979PLC002521 www.nclind.com

**EXTRACT OF UNAUDITED STANDALONE AND CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED 30TH JUNE 2024**

(₹ in Lakhs)

| PARTICULARS | STANDALONE | | | | CONSOLIDATED | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | Quarter ended 30.06.2024 | Quarter ended 31.03.2024 | Quarter ended 30.06.2023 | Year ended 31.03.2024 | Quarter ended 30.06.2024 | Quarter ended 31.03.2024 | Quarter ended 30.06.2023 | Year ended 31.03.2024 |
| | (Unaudited) | (Audited) | (Unaudited) | (Audited) | (Unaudited) | (Audited) | (Unaudited) | (Audited) |
| Total Income | 35,846.99 | 42,486.46 | 40,566.55 | 1,66,162.34 | 35,847.29 | 42,551.79 | 40,566.55 | 1,66,230.30 |
| Net Profit for the period (before tax and Exceptional items) | 2,138.33 | 3,375.62 | 4,943.46 | 14,764.84 | 2,121.36 | 3,355.63 | 4,921.71 | 14,666.48 |
| Net Profit for the period before tax (after Exceptional items) | 2,138.33 | 3,375.62 | 4,943.46 | 14,764.84 | 2,121.36 | 3,355.63 | 4,921.71 | 14,666.48 |
| Net Profit for the period after tax (after Exceptional items) | 1,293.53 | 2,417.91 | 3,107.97 | 9,420.22 | 1,276.56 | 2,397.92 | 3,086.22 | 9,321.86 |
| Total Comprehensive Income (Net of tax) for the period | 1,293.53 | 2,376.81 | 3,107.97 | 9,379.13 | 1,276.56 | 2,356.82 | 3,086.22 | 9,280.77 |
| Paid up Equity Share Capital (Face Value of Rs. 10/- Each) | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 |
| Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of Previous year) | | | | 80,982.58 | | | | 80,386.83 |
| Earnings per Share (of Rs.10/-each) (not annualised) Basic & Diluted | 2.86 | 5.25 | 6.87 | 20.74 | 2.82 | 5.19 | 6.82 | 20.50 |

1. The above results for the quarter ended 30th June 2024 have been prepared in accordance with Indian Accounting Standards ("Ind AS") prescribed under section 133 of the Companies Act 2013 ("the Act") read with the relevant rules issued thereunder and other accounting principles generally accepted in India and the guidelines issued by SEBI . 2. The Audit Committee has reviewed the above results and later the Board of Directors approved the above results and its release in their meeting held on 9th August, 2024. 3. The above is an extract of the detailed format of the Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of SEBI (Listing and Other Disclosure Requirements) Regulations 2015. The full format of the Unaudited Financial Results are available on the web sites of Bombay Stock Exchange Ltd (www.bseindia.com) and The National Stock Exchange of India Ltd (www.nseindia.com), and the Company's web site (www.nclind.com).


Hyderabad
09-08-2024

By Order of the Board
For **NCL Industries Limited**

**K GAUTAM** - Managing Director

NAGARJUNA CEMENT | NAGARJUNA RMC Powering Constructions | BISON PANEL Cement Bonded Particle Board | BISON Lam Pre-laminated Cement Particle Board | NCLdoor™ Fit it. Forget it.






*1] Diabetes India 'Decode Fiber' Expert Consensus Group. Diabetes Metab Syndr. 2022 May;16(5):102480. 2] Journal of Diabetes & Metabolism 2020 Feb;11 (2): 841. Amin 50% higher fibre than similar Health food drinks both per 100 g & per daily serve. Creative visualisation. The individual shown in the image is a professional model/actor. ^J Diabetes Metab, Vol.11 Iss.2 No:841. Horlicks Diabetes Plus is not intended to replace any existing medications. It is a nutritional beverage to be consumed as a part of daily diet & exercise.

This contains Acesulfame Potassium. Not recommended for children, pregnant or lactating women.

CONTAINS NON-CALORIC SWEETENER.



